# పదవ తరగతి సంగ్రహణాత్మక మూల్యాంకనం :: జూన్ 2021

## సాంఘిక శాస్త్రం- పేపరు - I & II

## మాదిరి ప్రశ్నా పత్రం

## (తెలుగు మాధ్యమం)

**సమయం:గం 3.15 ని.లు:** గరిష్ట మార్కులు:100

నిబంధనలు

1. సమాధానాలు రాయడానికి 3.00 గంటలు. అదనంగా ప్రశ్నాపత్రం చదవడానికి 15 నిమిషాలు కేటాయించబడింది.
2. ప్రశ్నాపత్రంలో నాలుగు సెక్షన్ లు ఉన్నాయి.
3. సెక్షన్- IV లో అంతర్గత ఎంపిక ఉంటుంది

**సెక్షన్ – I** 12x1=12

Note: 1. ఈ సెక్షన్లో ఏదైనా ప్రశ్నకు ఒకటి కంటే ఎక్కువసార్లు సమాధానం వ్రాస్తే మునుపటి సమాధానం మాత్రమే పరిగణించబడుతుంది.
2.అన్ని ప్రశ్నలకు సమాధానం వ్రాయండి.
3. ప్రతి ప్రశ్నకు 1 మార్కు.

1. హిమాలయాలను 3 శ్రేణులుగా విభజించారు.

   1. హిమాద్రి, 2. హిమాచల్, 3.........?

   మూడవ శ్రేణి పేరు రాయండి.

2. కింది వాటిలో ద్వీపకల్ప నది ఏది.

   1. గంగా 2. బ్రహ్మపుత్ర 3. కావేరి 4. సట్లెజ్

3. కొన్ని కార్యకలాపాల జాబితా క్రింద ఇవ్వబడింది. ప్రాథమిక రంగ కార్యకలాపాన్ని గుర్తించి, మీ జవాబు పత్రంలో రాయండి.

   1. రామయ్య నిర్మాణ రంగంలో పనిచేస్తున్నారు.
   2. రామయ్య గనులలో పనిచేస్తున్నారు.
   3. రామయ్య ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు.
   4. రామయ్య ఒక పారిశ్రామికవేత్త.

4. పట్టికను గమనించండి మరియు క్రింద ఇచ్చిన ప్రశ్నకు సమాధానం ఇవ్వండి.

   భారతదేశంలో పరిశ్రమల వారీగా కార్మికుల వివరాలు, 2009-2010 (%)


| ఉపాధి రంగం | పురుషులు( %) | స్త్రీలు (%) |
|---|---|---|
| వ్యవసాయ రంగం | 47% | 69% |
| పారిశ్రామిక రంగం | 34% | 16% |
| సేవల రంగం | 19% | 15% |

   ఏ రంగంలో మహిళలకు ఉపాధి ఎక్కువ కల్పించబడింది.?

5. తిరువనంతపురం, ముంబై, జైపూర్, సిమ్లా:

   ఈ రాజధాని నగరాలను వాటి స్థానం ప్రకారం దక్షిణం నుండి ఉత్తరం దిశగా అమర్చండి

6. క్రింద ఇచ్చిన గ్రాఫ్ ఆధారంగా కింది ప్రశ్నకు సమాధానం ఇవ్వండి.




2011 లో నమోదైన ఫెర్టిలిటీ రేటు ఎంత?

7. ప్రపంచ యుద్ధాలకు కారణాలు.

తీవ్ర జాతీయవాదం – సామ్రాజ్యవాదం– రహస్య సంధులు – ...............?

సమాచారాన్ని పూర్తి చేయండి.

8. మొదటి జతలోని సమాచారం మధ్య ఉన్న సంబంధం ఆధారంగా, రెండవ జతను పూర్తి చేయండి.


భారతదేశం : పార్లమెంటరీ వ్యవస్థ, అమెరికా : ?

9. రెండవ ప్రపంచ యుద్ధానికి తక్షణ కారణం ఏమిటి?

10. భారతదేశంలో సరళీకరణ విధానాన్ని ప్రవేశపెట్టిన చిత్రంలో ఉన్న వ్యక్తిని గుర్తించండి



11. గ్రాఫ్‌ను అధ్యయనం చేసి క్రింది ప్రశ్నకు సమాధానం ఇవ్వండి.




1955 సంవత్సరంలో అత్యధిక అణ్వాయుధాలు కలిగిన దేశం ఏది?

12. క్విట్-ఇండియా ఉద్యమం సమయంలో "చేయండి లేదా చావండి" నినాదం ఎవరు ఇచ్చారు.

## సెక్షన్ –II

గమనిక: 8 x 2 = 16


1. అన్ని ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి.
2. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు.

13. గంగా- సింధూ మైదానాల విభాగాలు ఏవి.?

14. “సైలెంట్ స్ప్రింగ్” పుస్తకం యొక్క ఇతివృత్తం ఏమిటి?

15. పట్టణీకరణ సమస్యలను పరిష్కరించడానికి ఏవైనా రెండు సూచనలివ్వండి.

16. ఇచ్చిన మ్యాప్ ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి.




1. టిబెట్ గుండా ప్రవహించే నది ఏది? దీనిని "సాంగ్‌పో" అని కూడా పిలుస్తారు.

2. వారణాసి ఏ నది ఒడ్డున ఉంది?

17. కింది ఉద్యమాలను సరైన కాలక్రమంలో అమర్చండి.

క్విట్ ఇండియా ఉద్యమం, వందేమాతరం ఉద్యమం,

శాసనోల్లంఘన ఉద్యమం, ఖిలాఫత్ ఉద్యమం.

18. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రాంతీయ రాజకీయ పార్టీలకు ఏవైనా రెండు ఉదాహరణలు రాయండి.

19. “ఒక దేశం యుద్ధంలో గెలిచినా కూడా ఓడిపోయినట్లే”. వ్యాఖ్యానించండి.

20. నా నలుగురు చిన్నపిల్లలు ఒక రోజు వారి చర్మం రంగు బట్టి కాకుండా వాళ్ళ వ్యక్తిత్వ లక్షణాలను బట్టి అంచనా వేసే దేశంలో ఉంటారని నాకొక కల ఉంది............. ............. .డాక్టర్ మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్.

ఈ ప్రసంగంలో సున్నితత్వాన్ని వ్యక్తపరచండి.

## సెక్షన్ –III

గమనిక: 1. అన్ని ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి. 8 x 4 = 32

2. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు.

21. స్థిర జీవనం తో మానవ జీవన శైలిలో సంభవించిన మార్పులను వివరించండి.

22. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటోంది.

23. క్రింద ఇచ్చిన పట్టిక ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి.

2013 మరియు భారతదేశం మరియు దాని పొరుగుదేశాలకు సంబంధించిన కొంత సమాచారం.

| దేశం | తలసరి ఆదాయం డాలర్లలో | ఆయుః ప్రమాణం సంవత్సరాలలో | సగటున బడిలో గడిపిన సంవత్సరాలు | పాఠశాల విద్యలో ఉండే సంవత్సరాలు | ప్రపంచ మానవ అభివృద్ధి సూచికలో స్థానం |
|---|---|---|---|---|---|
| శ్రీలంక | 5170 | 75.1 | 9.3 | 12.7 | 92 |
| భారత దేశం | 3285 | 65.8 | 4.4 | 10.7 | 136 |
| పాకిస్తాన్ | 2566 | 65.7 | 4.9 | 7.3 | 146 |
| మయన్మార్ | 1817 | 65.7 | 3.9 | 9.4 | 149 |
| బంగ్లాదేశ్ | 1785 | 69.2 | 4.8 | 8.1 | 146 |
| నేపాల్ | 1137 | 69.1 | 3.2 | 8.9 | 157 |

1). పాఠశాల సగటు వయస్సును నిర్వచించండి.?

2). ఆయు:ప్రమాణంలో ఏ దేశం ఉన్నత స్థితిలో ఉంది?


3). ఇచ్చిన పట్టికలోని అన్ని అంశాలలో ఏ దేశం ఉన్నత స్థితిలో ఉంది ?

4). ఒక దేశం యొక్క HDI ని నిర్ణయించడంలో ఏ అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు?

24. కరోనా వైరస్ వ్యాప్తి చెందకుండా మనం తీసుకోవలసిన జాగ్రత్తలను సూచించండి.

25. నానాజాతి సమితి గురించి రాయండి.

26. క్రింద ఇచ్చిన పటం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి.



పటం 1 : 1942లో జపాను నియంత్రణలో ఉన్న ప్రాంతం

1. పై పటంలో మీరు గమనించిన ఖండాలు ఏవి?

2. జపాన్ నియంత్రణలో ఉన్న దేశాల పేర్లు తెలపండి?

27. సామాజిక-ఆర్థిక మార్పు తీసుకురావడానికి ప్రభుత్వాలు ఇటీవల తీసుకున్న చర్యల గురించి రాయండి

28. స్వదేశీ సంస్థానాల విలీనీకరణలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పోషించిన పాత్రను ప్రశంసించండి.

## సెక్షన్ –IV

గమనిక: 5x8 = 40

1). అన్ని ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి.

2). ప్రతి ప్రశ్న 8 మార్కులను కలిగి ఉంటుంది.

29. ద్వీపకల్ప పీఠభూమి యొక్క భౌతిక లక్షణాలను వివరించండి.

(లేదా)

మన మానవ జీవితం పర్యావరణంపై అనేక విధాలుగా ఆధారపడి ఉంటుంది. వివరించండి.

30. "ఒకరి అభివృద్ధి మరొకరికి అభివృద్ధి కాకపోవచ్చు" చర్చించండి.

(లేదా)


"భూగర్భజలాల వెలికితీత మరియు వాడకంపై సామాజిక నియంత్రణ ఉండాలి"–
మీరు ఈ ప్రకటనతో అంగీకరిస్తున్నారా?

31. 20 వ శతాబ్దం తీవ్ర సంచలనాల శతాబ్దం అని ఎందుకు పిలుస్తారు. వివరించండి.

(లేదా)

." అత్యవసర పరిస్థితి కాలం భారత ప్రజాస్వామ్యానికి ఎదురుదెబ్బ "- మీరు ఈ ప్రకటనతో ఏకీభవిస్తున్నారా? వివరించండి.

32. క్రింద ఇచ్చిన గ్రాఫ్ అధ్యయనం చేసి, క్రింది ప్రశ్నలకు సమాధానం వ్రాయండి.





(మధ్య ప్రధాన శక్తులైన జర్మనీ, ఆస్ట్రియా-హంగేరీ, బ్రిటన్, రష్యా, ఇటలీ, ఫ్రాన్స్ ల సైనిక ఖర్చు)

1. పై బార్ గ్రాఫ్ దేనిని తెలియజేస్తుంది?
2. ఆయుధాల కోసం ఏ సంవత్సరంలో ఎక్కువ డబ్బు ఖర్చు చేశారు?
3. ఆయుధాలపై ఖర్చు చేసిన డబ్బు యొక్క ధోరణి ఎలా ఉంది?
4. పై రేఖా చిత్రం ప్రకారం ఏ ఏ దేశాలు అణ్వాయుధాలపై ఖర్చు చేసాయి.

(లేదా)

క్రింద ఇచ్చిన సమాచారం ఆధారంగా క్రింది ప్రశ్నలకు సమాధానం వ్రాయండి.

*1980ల నుంచి సంకీర్ణ ప్రభుత్వాలు కొన్ని రాజకీయ పార్టీలు*




1. నేషనల్ డెమొక్రటిక్ ఎలియన్స్ ప్రభుత్వంలో భాగస్వామ్యం కలిగిన పార్టీ లేవి.
2. నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వంలో ఏయే పార్టీలు ఉన్నాయి?
3. యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వానికి మద్దతిచ్చిన పార్టీ ఏది?
4. ఈ పై చార్ట్ చూపించే అంశం ఏది?

33. భారతదేశం యొక్క అవుట్‌లైన్ పటంలో ఈ క్రింది వాటిని గుర్తించండి

1. మూడు సముద్రాల కలయిక గల ప్రదేశం.
2. పాట్నాను రాజధానిగా కలిగి ఉన్న రాష్ట్రం
3. మలబార్ తీరం.
4. సిమ్లా.

(లేదా)

5. శివాలిక్ పర్వతాలలో ఎత్తైన శిఖరం
6. వింధ్య మరియు సాత్పురా పర్వతాల మధ్య ప్రవహించే నది
7. బ్రహ్మపుత్ర నది.
8. తూర్పు కనుమలు.

(లేదా)

33. ప్రపంచ అవుట్‌లైన్ పటంలో ఈ క్రింది వాటిని గుర్తించండి.

1. జార్ చక్రవర్తులు పాలించిన దేశం

2. 1945 లో అణుబాంబుల బారిన పడిన దేశం.

3. భారతదేశం

4. అట్లాంటిక్ మహాసముద్రం.

(లేదా)

5. ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయం ఉన్న దేశం

6. మంచూ రాజవంశం పాలించిన దేశం

7. ఫ్రాన్స్

8. ఇటలీ